ఈనాడు
THE LARGEST CIRCULATED TELUGU DAILY

Date: September 14, 2017
Page No: 10

# విశాఖను ఎంచుకోవడం అభినందనీయం

**ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే:** విశాఖ నగరానికి ఆర్థిక రాజధానిగా ఎదిగే అవకాశం ఉందని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. ఇటువంటి ఆర్థిక రాజధానిని ఐఐఎం విద్యార్థులు విద్యాభ్యాసానికి ఎంచుకోవడం అభినందనీయమన్నారు. విశాఖ ఐఐఎం విద్యార్థులతో కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ముచ్చటించారు. ప్లేస్‌మెంట్ బ్రోచర్‌ను ప్రవీణ్‌కుమార్ ఆవిష్కరించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలోను, వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఆచార్య చరణ్‌సింగ్, ఐశ్వర్ మూర్తి, అనిర్బాన్ ఘటక్, మహమ్మద్ జావెద్ తదితరులు పాల్గొన్నారు.